జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 17 | మే. 2025 | పేజీలు 5

# చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు**

**ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి**






**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన -మిగతా 2లో

# ఖమ్మం ఎగ్జిబిషన్ లో కాశ్మీర్ అందాలు జలకన్యల విన్యాసాలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో ఆధ్యాత్మిక పరికరాలతో ప్రతిరోజు ప్రజాదారణ పొందుతుంది. అవుతుంది. ఇప్పుడు ఖమ్మం ఎగ్జిబిషన్లో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే కాశ్మీ ర్ అందాలు,జలా కన్యల విన్యాలు, ఇవి కాకుండా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన స్టాల్స్ చాలా సుందరంగా ఉన్నవి. పిల్లలకు పెద్దలకు అందరికీ ఉపయోగపడేలా అన్నిస్త్రాలు ఉన్నవి. ముఖ్యంగా ఖమ్మం ఎగ్జిబిషన్ ప్రత్యేకత జలకన్యల విన్యాసాలు , కాశ్మీర్ అందాలు ఒక ఆకర్షణీయంగా నిలిచింది. ఇవి చూసిన ప్రతి ఒక్కరి మన్నులని పొందుతున్నారు. సందర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరూ కాశ్మీర్ అందాలు జలకన్యల విన్యాసాలు చూసి ఎంతో సంతోషం, ఆనందంతో ఉప్పొంగిపోయి. మేము పెట్టిన ప్రతి రూపాయికి అర్థం ఉందని సంతోషంతో ఇంటికి వెళు తున్నారు.





# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా , రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు

**పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.శు క్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిష్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తాయని, పశువులను -మిగతా 5లో

# కేంద్రంలో ఇంకెన్నాళ్లు... ఉండాలి...!

**కాంటాలు వేయలేదని రైతులు అగ్రహాం**

**తరుగు తీస్తున్నారని...కేంద్రం నిర్వహాకుల పై మండిపాటు.**

**తహాశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా**

**నేలకొండపల్లి, మే 16 ప్రజా జ్యోతి :** ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇంకా ఎన్నాళ్లు పడిగాపులు కాయాలని రైతులు అగ్రహాం వ్యక్తం చేశారు. భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో నెల రోజుల క్రితం రైతులు దాదాపు 10 వేల బస్తాలు ధాన్యం తీసుకొచ్చారు. కానీ నేటి వరకు కాంటాలు వేయకపోవటంతో రైతులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. గ్రామం నుంచి రైతులు పెద్ద ఎత్తున ర్యాలీగా నేలకొండపల్లి తహాశీల్దార్ కార్యాలయం వరకు వచ్చి ఆందోళన చేపట్టారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తహాశీల్దార్ వెంకటేశ్వర్లు కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను అందించారు. సమస్య ను వివరించారు. స్పందించిన తహాశీల్దార్ జిల్లా అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు సదరు అధికారులు వెంటనే కాంటాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో రైతులు ఆందోళన విరమించారు.

ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడారు....నెల రోజులు గా ధాన్యం కాంటాల కోసం పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని అగ్రహాం వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహాకులు జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. అదే విధంగా క్వింటాకు 7 కిలోల పైన మిల్లర్లు తరుగు తీస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా కేంద్రంలో కాంటాలు వేగవంతంగా చేపట్టటం తో పాటు, ఎగుమతులు, దిగుమతులు శర వేగంగా చేపట్టాలని, తరుగు ను నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.



# చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి..)

గన్నీ బ్యాగ్ లు, టార్పాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మూడు ఆవులు మృతి



**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని పుటాని తండా గ్రామపంచాయతీలో శుక్రవారం ఉదయం విద్యుత్ ఘాతంతో మూడు ఆవులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మూడు వశ్య , మూడు శంకర్, గుగలోతు రాంజ్య ముగ్గురు వ్యక్తుల ఆవులు తేజావత్ ప్రమీల పొలంలో ఆవులు వేసుకుంటా పోయి సమీపంలో ఉన్న 11 కెవి ట్రాన్స్ఫార్మర్ వద్ద ఆవులు చేరుకున్నాయి. వెళ్తున్న సమయంలో ట్రాన్స్ఫార్మర్ కు అమర్చిన ఎర్త్ పైపుకు కాళ్లు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయని స్థానికులు అక్కడ గమనించిన వారు తెలియజేశారు. వెంటనే సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు, లైన్ స్పెక్టర్, లైన్ మెయిన్, దేవిలాల్, ఎల్లయ్య, అనంతరం ఇర్లపూడి సెక్టార్ పరిధిలోని పశు వైద్యాధికారి, కూడా అక్కడికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన ఆవులు సుమారుగా విలువ 1,80,000 ఉంటుందని బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. నష్టపోయిన రైతులు కు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఎంతోమంది పేదలను ఆదుకున్న చరిత్ర వైరా లయన్స్ క్లబ్ దే..

### ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ





**తల్లాడ(వైరా), మే 16 (ప్రజా జ్యోతి న్యూస్) :** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొమ్మిశెట్టి శ్రీధర్ పుష్పావతి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు దివ్యాంగురాలికి ట్రై సైకిల్ విద్యార్థినికి సైకిల్ ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరై మాట్లాడుతూ పేదలను నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడంలో స్వచ్ఛంద సేవలు ముందుకు రావాలని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాలుగా ఎంతోమంది పేదలను ఆదుకున్న చరిత్ర లయన్స్ క్లబ్ కుందని అన్నారు. పేదలను ఆదుకున్నప్పుడే మానవ జీవితం సార్థకం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి దంపతులు లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య కేక్ కటింగ్ చేశారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో ఇరువురి దంపతులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు, ఏడు నూతల బుచ్చి రామారావు, క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు గద్దె నీరజ మిట్టపల్లి సత్యంబాబు కొల్లా రాంబాబు తాటికొండ రాము గజానన కమిటీ అధ్యక్షులు ఊరుకొండ శ్రీనివాసరావు ముళ్ళపాటి రంగారావు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా ,రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు

### పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** స్థానిక పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తాయని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరండి

## జీళ్ళచెరువులో హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట

**కూసుమంచి, మే 16 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని జీళ్ళచెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు , పూర్వ విద్యార్థులతో కలిసి మందుల బజార్, వడ్రంగి బజార్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, ఉచితంగా చదువులను అందిస్తున్నామని, నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. పూర్వ విద్యార్థి పెండ్ర అంజయ్య మాట్లాడుతూ జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలలో స్టెంత్ తగ్గిపోతుందని, మన ఊరి కోసం,మన పిల్లల చదువులు కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. తద్వారా పాఠశాలను రద్దు చేసే



అవకాశం ఉందన్నారు. మన పాఠశాలను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత జీళ్ళచెరువు గ్రామస్థులకు ఉందని కోరారు. విద్యార్థులను ఉన్నత పాఠశాలకు పంపించాలని, విద్యార్థుల బాధ్యతను తీసుకుంటామని హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు ఐతగాని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖరరావు, పద్మజ, నీరజ, నందమూరి నరసింహారావు, అరుణ, సన్నీ, గ్రామస్థులు వెంకన్న, రమేష్, నగేష్, అప్పారావు, లింగయ్య, వీరబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె జబ్బు బాలునికి లయన్స్ హార్ట్ అండ్ ఐ ట్రస్ట్ ద్వారా చెక్కు అందజేత..

**తల్లాడ(వైరా), మే 16 ( ప్రజా జ్యోతి న్యూస్) :** వైరా మండలం ఖానాపురం గ్రామానికి చెందిన చిన్నంగులూరి వెంకటేశ్వరి కొడుకు మురళి కొంత కాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు గ్రామానికి చెందిన లయన్ షేక్ లాల అహ్మద్ చొరవతోఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్స్ హార్ట్ అండ్ ఐ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ లయన్స్ హార్ట్ ట్రస్టు హైదరాబాద్ వారిని సంప్రదించి ట్రస్ట్ నుండి రూ 30000 వేల రూపాయలు చెక్కు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చిరామారావు, చెరుకూరిశ్రీనివాసరావు, షేక్ లాల్ అహ్మద్, మిట్టపల్లి నాగేశ్వరరావు( గోల్డ్) పాల్గొన్నారు.




# ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు ప్రణతి-వినీత్ లకు తన ఆశీస్సులు అందజేశారు.పలుగుల శ్రీనివాస్-సబిత దంపతుల ఏకైక కూతురు ప్రణతి పెళ్లి మాడిచెట్టి రవీందర్ -వాణి దంపతుల ప్రథమ కుమారుడు వినీత్ తో కూకట్ పల్లి 'వై'జంక్షన్ సమీపాన ఉన్న నైన కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్ కుమార్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,భేతి శ్రీధర్ తదితరులతో కలిసి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# చల్లా కృష్ణ ఇంట ఉప్పలమ్మ వేడుక

### హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి ) :** స్థానిక కాంగ్రెస్ పార్టీ 59వ డివిజన్ (దానవాయిగూడెం) సీనియర్ నాయకులు చల్లా కృష్ణ ఇంట్లో ఉప్పలమ్మ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హజరయ్యారు. అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చల్లా కృష్ణ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు వరి కొయ్యలను తగలబెట్టవద్దు

### జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**కూసుమంచి, మే 16 (ప్రజా జ్యోతి) :** రైతులు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని జుజ్జుల్ రావుపేట గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పంట అవశేషాలు తగలబెట్టడం ద్వారా ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం జరుగుతుందని, అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్, 199 కిలోల బూడిద,2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందని తద్వారా మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడం ద్వారా కలిగే నష్టాలు గురించి రైతులకు వివరించారు. పంట అవశేషాలను కాల్చ కుండ పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి స్వల్పకాలిక వరి రకాలను



ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలో కలియదున్ని వరిగడ్డిని తొందరగా అనగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా సూక్ష్మజీవుల నుండి తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంట వేసుకోవడం.కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చని, పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో పాటు వివిధ పరిశ్రమలకు ముడి సరుకుగా వాడుతూ సద్వినియోగం చేయడం ద్వారా ఇటు భూసారం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి, ఎరువులు మోతాదును తగ్గించుకొని, ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత,,మండల వ్యవసాయ అధికారిణి రామదుగు వాణి, నవీన్, సౌమ్య రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

### నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, కార్యనిర్వాహక అధ్యక్షులు దీపక్ చౌదరి

### నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** స్థానిక రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ నేతలతో జై భీం జై బాపు జై సంవిధాన్ పై 2వ పట్టణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జై బాపు జై భీమ్ జై సంవీధాన్ ప్రోగ్రామ్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయా డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులకు సూచించారు.కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని ప్రజలకు వివరించాలన్నారు.బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగ బద్ధ సంస్థలను ఎలా నిర్వీర్యం చేస్తుందో ప్రజలకు వివరించాలన్నారు.



కరపత్రాల రూపంలో గోడపత్రిక రూపంలో జై భీం జై బాపు జై సంవిధాన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిద్దుకురి వెంకటేశ్వర్లు పైడిపల్లి రోహిణి సత్యనారాయణ రాపర్తి శరత్ 13 డివిజన్లో అధ్యక్షులు పోటీ చేసినటువంటి అభ్యర్థులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బండి మాధవరం ఏలూరు రవికుమార్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటిముక్కల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

### తహశీల్దార్ పున్నంచందర్

### భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

### బోనకల్ మండలం గోవిందాపురం(ఏ) గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ ఏ. పున్నం చందర్ అన్నారు. మంగళవారం బోనకల్ మండలం గోవిందాపురం(ఏ) గ్రామంలో తహసీల్దార్ రెవెన్యూ సదస్సు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గోవిందాపురం(ఏ) గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 52 దరఖాస్తులను అధికారులు స్వీకరించి, రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శర్మ, బోనకల్ మండల ఆర్ఐ మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరంగ యాత్ర ను విజయవంతం చేయండి

### బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్



**నేలకొండపల్లి, మే 16 ప్రజా జ్యోతి :** ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగ యాత్ర ను విజయవంతం చేయాలని బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు..పాకిస్తాన్ ఉగ్రవాదులను ఊచకోత కోసిన భారత సైన్యం కు దేశమంతా ఏకమై అభినందనలు తేలిపే తిరంగ యాత్ర ను ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞత చాటేందుకు బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న తిరంగ యాత్ర ను నిర్వహించనున్నట్లు తెలిపారు. సైనికుల పోరాట పటిమ ను కీరిస్తూ దేశం పై ప్రేమ ను చాటుతూ ప్రతీ ఒక్కరూ తిరంగా యాత్ర లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో వెంటనే కొనుగోలు శర వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ఉపాధ్యాక్షుడు కాళంగి వెంకటేశ్వర్లు, కె.గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

### సొంత ఖర్చులతో ఆటో సౌకర్యం కల్పించిన ఉపాధ్యాయులు

### మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు



**నేలకొండపల్లి మే 16 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండలం లోని కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం లో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాఠశాల ద్వారా అందించే సౌకర్యాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత రెండుళ్లు గా నూరు శాతం ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్పొరేట్ స్థాయి లో ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయలు సమిష్టి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కోనాయిగూడెం, ఆచార్లగూడెం కు చెందిన విద్యార్థులు ఆరెగూడెం పాఠశాల కు వచ్చేందుకు ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో ఆటో సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బస్వాశేషరావు, బీ.వెంకన్న, షేక్ నాగుల్మీరా తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ మార్గదర్శకుడు మారోజు వీరన్న

### భూక్య ఉపేంద్ర బాయి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తన నూతన ఆలోచనల మేరకు భారతదేశం లో సమ సమాజం కోసం మార్గదర్శకత్వం వహించిన అమరుడు మారోజు వీరన్న అని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి కొనియాడారు. శుక్రవారం నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో మారోజు వీరన్న 26వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మారోజు వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి , నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మారోజు వీరన్న కారణంగానే విప్లవోద్యమాలలో నూతన వరవడి, లాల్ నీల్ స్నేహ సంబంధాలలో మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మారోజు వీరన్న సతీమణి చైతన్య , కుమార్తె దిశా , సృజన ,సామాజిక కార్యకర్త లలిత వీర చారి , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు కే. విజయ , జిల్లా అధికార ప్రతినిధి త్రివేణి , గౌరవ అధ్యక్షురాలు లక్ష్మి , కార్యదర్శి ప్రమీల , జాయింట్ సెక్రటరీ సరోజిని , సలహాదారులు వీరన్న నాయక్ , రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా మహిళలకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

### బిఆర్ఎస్ మహిళా విభాగం నేత ఉబ్బలపల్లి నిరోషా

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక అందాల పోటీల పేరుతో తెలంగాణా మహిళల ఆత్మగౌరవాన్ని విదేశీ మహిళల కాళ్ళ ముందు తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా నేత ఉబ్బలపల్లి నిరోషా డిమాండ్ చేశారు. అందాల పోటీలకు వచ్చిన సుందరీమణుల కాళ్ళను తెలంగాణా మహిళలతో కడిగించిన రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం నిరోషా ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫార్ములా వన్ కార్ రేసింగులు నిర్వహించి తెలంగాణా ఖ్యాతి విశ్వవ్యాప్తం చేసిన కేటీఆర్ వంటి వారిపై కుట్రపూరిత కేసులు పెడుతున్న ప్రభుత్వం అందాల పోటీల పేరుతో తెలంగాణా పరువు ప్రతిష్టలు మంట గలుపుతోందని విమర్శించారు. బ్రిటిష్ కాలం నాటి బానిసత్వపు పాలనను మళ్ళీ పునరావృతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అప్పుల్లో ఉందని చెప్పుకుంటున్న సీఎం హంగు ఆర్భాటాలతో అందాల పోటీలు నిర్వహించడానికి ఉత్సాహం చూపడం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ కమిటి ఎన్నిక



**నేలకొండపల్లి, మే 16 ప్రజా జ్యోతి :** రాజ్యాంగ పరిరక్షణ కమిటి ని మండల కేంద్రంలోని మసీద్ లో శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటి నూతన అధ్యక్షుడు గా అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాక్షులు గా రహిం, కార్యదర్శి గా రసూల్, సహాయ కార్యదర్శి గా షేక్ సలాం, కోశాధికారిగా షేక్ ఖలీద్, గౌరవ సలహాదారులు గా ఖాదర్ బాబా, కార్యవర్గ సభ్యులు గా షేక్ రఫీ, సొందుమియా, నాగుల్ పాషా, హయిమ్, ఇమామ్, హుస్సేన్, అన్వర్ లు ఎన్నికైయ్యారు. ఈ సమావేశంలో రాజ్యంగ పరిరక్షణ కమిటి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాదిక్ ఆలీ, పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు నజీర్, మండల అధ్యక్షుడు సుభాన్, మసీద్ కమిటి అధ్యక్షుడు మైబువలీ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు అన్నారుగూడెం ఎస్సీ కాలనీపై దృష్టి సారించరు



**తల్లాడ, మే 16 (ప్రజా జ్యోతి న్యూస్):** లికలెక్టర్ గారు తమ కాలనీపై దృష్టి సారించాలని తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సి హరిజనవాడ కాలనీకి వెళ్లి రోడ్డులో వర్షపు నీరు మోకాల్లోతు నిల్వ ఉండి చిన్నపాటి చెరువును తలపిస్తోంది. సిసిరోడ్డు ఉన్నప్పటికీ ఆ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో వర్షపు నీరు డ్రైనేజీ లేకపోవడంతో ఎటువైపు వెళ్లే పరిస్థితి లేకుండా పోతుంది. దీంతో స్థానికులు, కాలనీవాసులు ఆ రోడ్డులో నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా దోమలు స్వైర విహారం చేస్తూ రోగాల బారిన పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినప్పటికీ ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. తూతూమంత్రంగా పనులు చేపడుతున్నారు. రానున్నది వర్షాకాలం నేపథ్యంలో కలెక్టర్ గారు దీనిపై దృష్టి సారించి ఆ ప్రాంతంలో సిసి రోడ్డు వేసి తమ బాధలు తీర్చాలని కాలనీవాసులు, స్థానికులు కోరుతున్నారు.



# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా , రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు.పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.

# వనమహోత్సవం 2025-26 నాలుగు లక్షల మొక్కల నాటింపు లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక వనమహోత్సవం 2025-26 లో భాగంగా ప్రకృతిని పరిరక్షించడమే లక్ష్యంగా నాలుగు లక్షల మొక్కలను నాటే లక్ష్యాన్ని సాధించేందుకు ముందస్తు చర్యలలో భాగంగా. కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి హార్టికల్చర్ ఆఫీసర్ గార్డెన్ విభాగంలోని సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. హార్టికల్చర్ ఆఫీసర్,గార్డెన్ విభాగానికి సంబంధించిన సూపర్వైజర్లతో మాట్లాడుతూ. ప్రత్యేకించి, మొక్కలు నాటడానికి అనువైన ప్రదేశాలు ఎక్కడ ఉన్నాయి అలాగే, బల్క్ ప్లాంటేషన్ గుంపులుగా మొక్కల నాటింపు చేయగలిగే ప్రాంతాలు ఎక్కడ వున్నాయి. అనే అంశాలపై చర్చించారు.మొక్కలు ఎక్కడైతే లేవు ఆ ప్రదేశాలు అంతే ఇంత ముందు వేసిన మొక్కలు చనిపోయిన ప్రదేశాలు గుర్తించి అక్కడ నాటడం మొక్కల కోసం తీసుకోవాల్సిన సంరక్షణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, అత్యంత అనువైన ప్రదేశాల ఎంపికకు ప్రాధాన్యం ఇస్తూ , ప్రతి డివిజన్ స్థాయిలో మొక్కల నాటింపును విజయవంతంగా నిర్వహించేందుకు రెడీగా ఉండాలని సూపర్వైజర్లకు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ సమతుల్యతను మెరుగుపరచడంతో పాటు, నగరాల హరితవనాల విస్తరణకు కూడా ఉపకారం చేకూరుతుంది. అని అన్నారు.



## భద్రత నియమాలు పాటించాలి

### విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస చారి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** స్థానిక విద్యుత్ శాఖలో భద్రత వార్షికోత్సవాలు జరిగాయని దీని ద్వారా అనేకమందికి విద్యుత్ పట్ల సిబ్బందికి, ప్రజలకు, రైతులకు, సమావేశాలు నిర్వహించి భద్రత నియమాలు వివరించడం జరిగిందని ఆయన తెలియజేశారు.నిన్న బోధనలో ప్రమాదవశాత్తు మరణించిన మహేందర్ కు నివాళులు అర్పించారు. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు నివాళులు అర్పించి సంతాప సమావేశం జరిగినదని తెలియజేశారు.విద్యుత్ శాఖలో జీరో ప్రమాదాలకు ప్రతి ఒక్క అధికారి ,ఉద్యోగి స్టాఫ్ ప్రజలని చైతన్యవంతం చేయాలని ,తప్పనిసరిగా హెల్మెట్, లైన్ క్లియర్, ఎర్త్ చేసుకోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం తదితర నియమాలను విధిగా పాటించాలని తెలియపరిచరు. విద్యుత్ మాత్రమే కాకుండా డ్రైవింగ్, గ్యాస్, పరిశ్రమలలోను,ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డివిజనల్ ఇంజనీర్.టి. వెంకటేశ్వర్లు, సివిల్ ఇంజనీర్. జి. వెంకటేశ్వర్లు, రెవిన్యూ అకౌంట్స్ ఆఫీసర్ .కే శ్రీధర్, పలువురు ఇంజనీర్లు అకౌంట్స్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## డి ఐ సి ఎస్ సి ప్రాజెక్ట్ ఖమ్మం జిల్లా పాయిలట్‌గా ఎంపిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక దేశవ్యాప్తంగా 10 జిల్లాల్లో ప్రారంభమైన డి ఐ సి ఎస్ సి ప్రాజెక్ట్‌లో ఖమ్మం జిల్లాను ముఖ్యంగా (పాయిలట్‌గా) ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 137 మంది ఎస్ హెచ్ జి (స్వయం సహాయక సంఘాల) మహిళలు ఎంపికయ్యారు. ఎస్ ఇ ఆర్ పి, సి ఎస్ సి కలిసి, ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు మోడల్ సి ఎస్ సి కేంద్రాలు స్థాపించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ కేంద్రాలు రాజీవ్ యువ వికాసం మరియు డి ఐ సి ఎస్ సి ద్వారా మంజూరవుతాయి.ఈ కార్యక్రమంలో 70 మంది మహిళలు ఆర్ ఎస్ ఇ టి ఐ సంస్థలో వ్యాపార శిక్షణ పొందారు.పీడీ డి ఆర్ డి ఓ సన్యాసయ్య ప్రాజెక్ట్ నుంచి వచ్చిన సభ్యులు మహిళలతో మాట్లాడి, అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు ఐ డి ఓ సి కార్యాలయాన్ని సందర్శించి, డి ఆర్ డి ఓ కి కృతజ్ఞతలు తెలిపారు మరియు శిక్షణలో పాల్గొన్న మహిళలకు అభినందనలు చెప్పారు. ప్రభుత్వం తీసుకుంటున్న మంచి కార్యక్రమాలకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఐ సి ఎస్ సి రాష్ట్ర ఇంచార్జి హరికృష్ణ కుమార్, సి ఎస్ సి జిల్లా కోఆర్డినేటర్ ఫయాజ్, జిల్లా మేనేజర్ సురేష్, ఆర్ఎస్ఇటిఐ సిబ్బంది, ఎస్ హెచ్ జి మహిళలు పాల్గొన్నారు.